వలయాకారంగా చుట్టుముట్టి రెండు నిమిషాల్లో దాన్ని వశపర్చుకున్నారు. ప్రతిఘటన ఏమీలేదు. టెర్రరిస్టు తప్పించుకున్నాడు అయినా ఆమె పెద్దగా విచారించలేదు. స్వామికి వ్యతిరేఖంగా సాక్ష్యం దొరికింది. అది చాలు ఇన్ని సంవత్సరాల శ్రమ ఫలించబోతూంది. ఇన్ని సంవత్సరాల పగ నెరవేరబోతూంది.

ఆమె డిల్లీకి ఫోన్ చేసి హోం మినిష్టర్‌కి పరిస్థితి వివరించింది. ఆయన ఈ వార్త విని ఎంత కదిలిపోయాడంటే నిమిషం సేపు మాట్లడలేదు మీరు ..... మీరు చెపుతున్నది నిజమేనా?

నిజం సర్ ఈ అనుమానం నాకెప్పటినుంచో వుంది. ఇప్పటికి రెడ్ హాండెడ్‌గా దొరికాడు.

అక్కడెవరయినా సరెండర్ అయ్యేరా?

నలుగురైదురుగు బైరాగులు దొరికాయి వారి నించి నిజం చెప్పించాలి.

జాగ్రత్తగా హాండిల్ చేయండి.

ఆమె మనసులోనే ఆయనకి కృతజ్ఞతలు తెలుపుకుంది. పొలిటికల్‌గా వత్తిడి లేకపోతే ఎంతయినా చేయ్యొచ్చు.

అప్పటికప్పుడు అరెస్ట్ వారెంట్ తయారు చేయించి స్వయంగా ఆఫీసర్లని తీసుకుని స్వామి దగ్గరకి వెళ్ళింది. అతడి విశాలమయిన ప్రాంగణంలో ఉపన్యసిస్తున్నాడు. మనిషికి కావలసిన ఆధ్యాత్మిక చింతన గురించి ఆయన వివరిస్తున్నాడు. అశేష ప్రజలు భక్తితో వింటున్నారు.

ఆమె సరాసరి స్టేజి దగ్గిరకి వెళ్ళి అరెస్ట్ వారెంట్ చూపించింది మరొక ఆఫీసర్ సంకెళ్ళు తీసాడు. జనంలో కలకలం రేగింది. జరిగిందేమిటో వారికి చెప్పడం భావ్యమని భావించి ఆమె మైకు తీసుకుని ఆయుధాలు దొరికిన వైనం స్వామి అసలు స్వరూపం అంతా చెప్పింది ప్రజలు దిగ్భ్రాంతులై విన్నారు. వారు కల్లో కూడ వూహించలేని విషయం అది. అయినా కూడ తమ ఆరాధ్య దైవం అలా చేశాడంటే నమ్మలేకుండా వున్నారు. ఆ సభలో గాఢమయిన నిశ్శబ్దం ఆవరించింది.

స్వామి మొహంలో మార్పులేదు. నిర్వికారంగా చూస్తున్నాడు.

ఇన్నాళ్ళకి నీ మీద పగ తీర్చుకునే అవకాశం దొరికింది. ఇంకే శక్తీ నిన్ను రక్షించలేదు పద అంది.

ఇంకో నిమిషంలో వర్జ్యం పోతుంది. అంతవరకూ ఆగగలవా బాలికా.... స్వామి అన్నాడు.

అరెస్టుకి కూడా వర్జ్యం ఏమిటి? నడు?

గ్రహాల్ని నిర్లక్ష్యం చేస్తే చింతిస్తావు అంటూ స్వామి స్టేజి దిగాడు. సరిగ్గా అప్పుడే ఒక ఆకస్మిక సంఘటన జరిగింది. ఒక వ్యక్తి నలభై సంవత్సరాలు వున్నవాడు పరుగెత్తుకు వచ్చి స్వామి కాళ్ల మీద పడ్డాడు రక్షించండి స్వామీ రక్షించండి.

ఏమిటి నాయనా ఏం జరిగింది?

పోలీసులు అరెస్టు చేస్తున్నారు స్వామీ

దేనికీ?

మీ ఆశ్రమంలో పెట్టమని నాకు కొన్ని ఆయుధాలు ఇచ్చారు. అవి అక్కడకు తీసుకెళ్లి పెట్టకపోతే ఏదో ఒక నేరం మోపి సంవత్సరాలు తరబడి జైలో ఉంచుతామన్నారు.

జనంలో ఒక్కసారిగా కలకలం రేగింది స్వామి చెయ్యి ఎత్తగానే క్రమంగా ధ్వనులు తగ్గాయి.

లే నాయనా మనుషులలో పాపం పెరిగినట్టే ఆ పాపాన్ని అణిచే నెపంతో ఖ్యాతి పెంచుకోవాలని కూడా కొందరు అధికారులు అనుకోవటంలో తప్పు లేదు. పరమ పూజ్యమూ శాంతి వనమూ అయిన ఆశ్రమంలో ఆయుధాలు పెట్టమని నిష్కళంక చరితుడయిన స్వామి మీద అపనింద వెయ్యమని ప్రోత్సహించింది ఎవరు?

ఆ వ్య క్తి ఆటూ ఇటూ చూశాడు. అతని దృష్టి ప్రవల్లిక మీద పడింది.

ఈమే స్వామీ అన్నాడు ఒక్కసారిగా.

ఒక ఉప్పెన వచ్చి ఢీ కొన్నట్టు అయింది. ప్రవల్లికని స్వామి తాలూకు ఎత్తులు ఇంత వేగంగా అనూహ్యంగా వుంటాయని వూహించలేదు తోటి ఆఫీసర్లు కూడ విస్తుబోయారు తమ కళ్లముందు గజగజా వణుకుతూ పరుగెత్తి పట్టుబడటం చుశారు. అయినా ఇప్పుడు వాళ్ళు కూడా ఎదురు తిరిగుతారు. తమకేం తెలీదంటారు. కేవలం స్వామిని నొటోరియస్ చేయడానికి. సి.బి..ఐ. చేసిన చర్యగా దీన్ని పత్రికలు వ్రాస్తాయి పత్రికలు స్వామి చెప్పిన మాటలు వినక తప్పదు. దీంతో చూస్తూ చూస్తూ ఏ ప్రభుత్వం ప్రజల నుంచి దూరమవడానికి సిద్దపడుతుంది? డిపార్టుమేంట్ మీద చర్య తీసుకోక తప్పదు.

స్వామి అన్నాడు ప్రజలు శాంతి స్వరూపులు భగవత్ స్వరూపాలు వారు ఉద్రేకం చెందితే నువ్వెక్కడ వుంటావో తెలుసో్క బాలికా నేను క్షమించిన ప్రజలు క్షమిచరు నిన్ను అంటూ ఇండైరెక్టుగా ఏం చెయ్యాలో ప్రజలకు చెప్పాడు ఆవేశం ఆనకట్ట దాటటానికి ఒక గొడ్డలి పోటు చాలు జనం విరుచుకు పడ్డారు.

ఎవరో అరటిపండు విసిరారు. మరొకరు బత్తాయిపండు ఇంకెవరో మరింత ముందుకొచ్చి చెప్పు విసిరారు. క్షణంలో అక్కడంతా తొక్కిసలాట. వ్యతిరేకంగా సాక్ష్యం చెప్పినవాడు జనంలో కలిసిపోయాడు. ఆఫీసర్లు నిస్సహాయంగా ఉండక తప్పలేదు. అంతా క్షణాల్లో జరిగిపోయింది.

స్టేజిక్రింద పై మెట్టుమీద ఆమె పడివుంది. ఆమె చెంపకి చెప్పు తాలూకు ఒక మేకు గుచ్చుకుని బుగ్గమీద రక్తం కారుతోంది. ఒక అరటిపండు తాలూకు గుజ్జు ఆమె జుట్టుకి వికృతంగా అంటుకుని ఉంది. బలంగా తగిలిన బత్తాయి నుదురు ఎర్రబడింది.

జనం ఆమెని చంపేసేవారే ఉద్రేకం కట్టలు తెంచుకోగా స్టేజి వేపుకు వస్తున్నారు. అంతలో స్వామి రెండు చెతులూ పైకెత్తి ప్రజలారా ఇది శాంతివనం ఇక్కడ ఆవేశానికి

కంట్రోలుకి తీసుకుని జనాన్ని బయటకు పంపసాగారు.

స్టేజిమీద స్వామీ మెట్లమీద నిస్సహాయంగా పడివున్న ప్రవల్లిక ఇద్దరే మిగిలారు. ముడుచుకుని పడివుంది. సగం స్పృహలో లేదు సగం తెలుస్తూంది.

స్వామి ముందుకొచ్చాడు.

అతడి నీడ పొడ్డుగా ఆమె మీద పడుతూంది. బయట జనం కలకలంగా లీలగా వినిపిస్తూంది. దాన్ని డామినేట్ చేస్తూ నవ్వు గాలి తరంగాల్ని స్పృశించింది.

నేను చెప్పానా ప్రవల్లికా కాశ్మీరు నుంచి కన్యాకుమారి వరకూ విస్తరించిన భవంతి నాది దాని నీడలో ఆశ్రయం పొందమన్నాను నువ్వు వినలేదు. నా మొదటి స్థంభమయిన రాజకీయం సుర్యారావు నువ్వు హోం మినిష్టర్‌కి ఫోన్ చేసినపుడక్కడే వున్నాడు. క్షణాల్లో వార్త మాకు తెలిసింది నా రెండో స్థంభమయిన తెలివి లాయర్ పరమేశ్వరం ఢిల్లీనుంచి ఏం చెయ్యాలో చెప్పాడు. నామూడో స్థంభం రామ్‌లాల్ మిగతా ఏర్పాట్లు గావించాడు ఫలితం..... ? ఇదే ఇప్పుడు నువ్వున్న స్థితే!

అతడి ఆ నవ్వు మళ్ళీ ఆ ప్రాంతమంత అలలు అలలుగా విస్తరించింది.

సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ డిప్యూటీ డైరెక్టర్‌ని కూడా తన పాదాల దగ్గర మోకరిల్లేలా చేసుకోగలడీ అనంతానంతస్వామి ఇప్పుడు చెప్పు బాలికా ఈ స్వామికి ఈ దేశపు నిర్దేశకుడు అయ్యే అవకశమూ అర్హత వున్నాయంటావా లేదా?

ఆమె కళ్ళు తెరవటానికి ప్రయత్నించింది కంటి క్రింద దెబ్బ తగలటం వల్ల చూపు సరిగ్గా కనపడటం లేదు. ఒక వెలుతురు కిరణం కళ్లలోకి సూటిగా పడుతూంది, పైకి లేవటానికి ఓపిక కూడా లేదు మొహం దగ్గిరగా నిలబడి స్వామి మరింత ఎత్తుగా విగ్రహంగా కనబడుతున్నాడు.

ఇప్పుడు చెపుతాను విను ప్రవల్లికా నా నాలుగో స్థంభం ఏదో తెలుస్కోవటానికి ఇన్నాళ్ళూ కష్టపడ్డావు కదా అదేదో చెపుతాను విను నా నాలుగో స్థంభం ప్రజలు ఆజ్ఞానం ఇన్నోసెన్స్ ఆఫ్ పీపుల్ బలం రాజకీయం తెలివి ప్రజల అజ్ఞానం. ఆ చివరి దాన్నే ఇప్పుడు నీకు ప్రత్యక్ష్యంగా చూపిస్తున్నాను. చూశావుగా నా విశ్వరూపం. ఇక నన్నేది ఆపగలదు? వచ్చే విజయదశమినాడు విజయశంఖం పూరిస్తాను. ప్రజల్ని భయభ్రాంతుల్ని చేస్తాను. సెక్యూరిజం నుంచి మతతత్వం వైపు నడిపిస్తాను. భద్రతా భావం పోయిన ప్రజలు ప్రభుత్వాన్ని నమ్మలేరు తోటి మతస్థుల్ని నమ్మరు. ఇలా నిమగ్న మై వుండగా నా వారికి మరింత మతత్వం నూరిపోస్తాను. అయామ్ ది గాడ్ ఆయామ్ ది సుప్రీమ్ కేవలం నా ప్రజల్ని రక్షించటానికి అవతరించిన భగవత్స్వరూపుణ్ని హ హ ..... హ హ .....

శాడిజం తెలవితేటలు కలిస్తే కష్టం.

అటువంటి నరరూప రాక్షసుడి ముందు నిస్సహాయంగా పడివుంది ఆమె.

అతడన్నట్టు ప్రజలముందు ఏదైనా తలవంచవలసిందే సి.బి.ఐ. సి.ఐ.డి పోలీస్, అర్మీ

*　　　　　　　　　　　*　　　　　*

రామోన్ హర్నాసేని అనుసరిస్తూ వెళ్ళిన విహారి అతడు ఒక కార్లు బాగుచేసే కార్ఖానానికి వెళ్ళటం చూశాడు.

అక్కడ బయట అంత మామూలుగానే వుంది. లోపల కొందరు మామూలు వ్యాన్లకి మిలటరీ కలర్ వేస్తున్నారు. స్వామికి హర్నాసేకి మధ్య కాంట్రాక్టు ప్రకారం ఆయుధాల్ని హార్బర్ వరకూ తీసుకువెళ్ళి అప్పగించే బాధ్యత స్వామిదే ఆ పనే అక్కడ జరుగుతూంది. ఆశ్రమంలో ప్రవల్లికకి ఎక్కువ ఆయుధాలు దొరకక పోవటానికి కారణం కూడా ఇదే అవన్నీ అప్పటికే ఇక్కడికి చేరుకున్నాయి సి.బి.ఐల రెయిడ్ జరిగిందని తెలిసినా స్వామి బెదరనిది కూడా అందుకే.

దాదాపు యాభై లక్షల విలువచేసే లాండ్ మైన్స్ గ్రెనెడ్స్ స్టేన్ గన్స్ వ్యాన్లోకి ఎక్కించి వుంచారు. మొత్తం రెండు వ్యాన్లు మిలటరీ కలర్ చేస్తే సాధారాణంగా అనుమానం రాదు ఆ పనే జరుగుతుంది.

విహారి అక్కడో విషయాన్ని గమనించాడు.

అనవసరమయిన హంగామా హడావుడీ ఏవీలేవు. సెక్యూరిటీ గార్డ్సు కూడా ఎవరూ లేరు ఎవరయినా చూసినా ఏదో వ్యాను రిపేరుకోసం మార్గ మధ్యంలో ఆగింది అనుకుంటారు. కమాండర్ డ్రెస్ వేసుకున్న ఇద్దరు మాత్రం అటు ఇటూ తిరుగుతున్నారు.

ఇంకా పని పూర్తి కాలేదా రామోన్ హర్నాసే అడుగుతున్నాడు.

ఇంకో అయిదు నిమిషాలు.

విహారి చీకట్లో నిలబడి వున్నాడు. అతడి మనసంతా అదోలా అయిపోయింది. అతడి కళ్ళముందు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని పరిగెత్తే శరణార్థులయిన తమిళులు ఇరానియన్లు పాలస్తీనియన్లు టిబెటియన్లు ఫిజీయన్లు సౌత్ ఆఫ్రికన్స్ అందరూ కనపడ్డారు. ప్రపంచంలో ప్రతి జాతి చరిత్ర అంతే కొందరు స్వార్థపరుల ఆశ తీర్చటం కోసం మరొక స్వార్థపరుడు తయారు చేసిన అయుధాలు కొన్ని వేల మంది అమాయక ఆడవాళ్ళని నాశనం చేస్తాయి కొంపా గూడూ అంత వరకూ సంపాదించుకున్న ఆస్తీ అన్నీ పోగొడతాయి కేవలం స్వార్థం

ఎవరదీ?

విహారి ఉలిక్కిపడ్డాడు ఆలోచన్లలో చూసుకోలేదు ఒక అకారం వాన్వేపు వస్తోంది.

రామ్‌లాల్ అన్నాడు అప్రయత్నంగా అదొక్కటే తెలిసిన పేరు.

చీకట్లో ఎదురుగా వస్తున్నవాడు ఆగి అన్నాడు విహారి ఇంకేమీ ఆలోచించలేదు. పిడికిలి బిగించి ఎదుటి మనిషి కణతమీద బలంగా గుద్దాడు. అతడే మాత్రం అరచినా తన ప్రాణం పోతుండని తెలుసు. అయితే అదృష్టం బావుండి అనుకున్నచోటే తగిలింది అనుకున్నదానికన్నా బలంగా తగిలింది.

ఏదో అనుమానం వచ్చి వంగి చూశాడు.

క్రింద పడిన మనిషి ప్రాణం పోయింది.

విహారికి ఏం చెయ్యాలో తోచలేదు. కానీ క్షణం సేపే తరువాత సర్దుకున్నాడు. ఈ టెర్రరిజం చట్టపరిధి నుంచి ఎప్పుడూ బయటే వుంది ప్రాణాలు తియ్యి తీయకపోతే నీ ప్రాణం పోతుంది అనేది ఆటవిక న్యాయం.

అదే ప్రస్తుతం సమాజాన్ని కూడా శాసిస్తోంది.

ఆ భావం రాగానే అతడిలో ఏదో కొత్త శక్తి నిండినట్టు అయింది. తానొక మనిషిని చంపడం కొన్ని వందల మంది ప్రాణాల్ని రక్షిస్తుంది. అటువంటప్పుడు చంపితే మాత్రం తప్పేముంది? అదేగా యుద్ధమంటే.

అతడు వ్యాను పక్కనుంచి వరండా దగ్గరగా వచ్చాడు. రంగులు వేస్తున్నవాళ్ళు అటువైపు వున్నాడు. పెట్టెల్లో నల్లటి బంతుల్లాంటి వస్తువులున్నాయి హాండ్ గ్రేనేడ్స్ వాటి గురించి విహారికి తెలియదు. ఇంగ్లీషు సినిమాల్లో చూశాడంతే ఒక చివర చిన్న రింగ్ వుంటుంది దాన్ని లాగిన నిముషానికి పేలుతుంది.

పక్కనుంచి స్వరాలు వినిపించే సరికి చటుక్కున చీకట్లోకి తప్పుకున్నాడు. రామోన్ హర్నాసే వచ్చి వ్యానులో కూర్చున్నాడు. డ్రైవర్లు స్టార్ట్ చేశారు. పెయింట్ వేసినవాళ్ళు కూడా వచ్చి వెనుకవైపు ఎక్కారు. వ్యాన్లు కదిలాయి.

విహారికి ఏం చెయ్యాలో తోచలేదు. ఒక్కసారి అవి వెళ్ళిపోతే ఇక పట్టుకోవడం కష్టం కావచ్చు. ప్రవల్లిక ఏమైందో తెలీదు. అతడు అప్రయత్నంగా చేతిలో గ్రేనేడ్ తాలూకు రింగులాగి గాలిలో విసిరాడు వెళుతున్న రెండో వ్యాను లోపల వెళ్ళి పడింది లోపలున్న వాళ్ళు ఏమిటది అని అనుకుంటున్నారు. రెండు వ్యాన్‌లూ మరో వంద గజాలు వెళ్ళాయి.

అంతే!

ముందు ఆ గ్రేనేడ్ ప్రేలింది. క్షణం కూడా గడవకముందే ఆ రెండు వ్యాన్లలో వున్న మందుగుండు సామాగ్రి ఒక్కసారిగా అంటుకుని ఎలా పేలిందంటే..... అందులో వున్న రామోన్ హర్నాసే మిగతా వ్యక్తుల విడి భాగాలు ఒక్కటి కూడా కనిపించకుండా మాయమయ్యాయి. యాభయ్ లక్షలకు పైగా విలువున్న మైన్ బాంబ్స్ అవి. మనుష్యుల రక్తం కూడా కనిపించలేదు. కళ్ళు మిరిమిట్లు గొలిపే వెలుగు భూమి దద్దరిల్లిపోయింది. దూరంగా వున్న భవనాలు బీటలు వారాయి మెకానిక్ షెడ్ కూలిపోయింది విహారి పక్కనుంచి మూడు నాలుగు ఇనుప ముక్కలు బుల్లేట్స్‌లాగా దూసుకెళ్ళాయి.

చిన్న చిన్న ముక్కలు మండుతున్నాయి.

ఏం జరిగిందో తెలియక ప్రజలు భయభ్రాంతులై యిళ్ళల్లోంచి బయటకు పరుగెత్తుకు వచ్చారు. ఇంకా వస్తున్నారు.

విహారి అక్కడినుంచి తప్పుకున్నాడు

* * *